## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

మెట్‌పల్లి, నవంబర్ 5: మెట్‌పల్లి పట్టణ స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, స్వర్ణకారుల సంక్షేమం, అభ్యున్నతి కోసం ఎల్లవేళలా సేవలు అందిస్తానని, తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని, నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానన్నారు. అదే విధంగా నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అధ్యక్షుడిగా నాంపల్లి సింహాద్రి, ఉపాధ్యక్షుడిగా గిరిధర్, కార్యదర్శులుగా నటరాజ్, సంతోష్, కోశాధికారిగా సంజీవ్‌కుమార్ నియామకం కాగా ఎన్నికల నిర్వాహకులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం

కోరుట్ల, నవంబర్ 5: బీఆర్‌ఎస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని బీఆర్‌ఎస్ పట్టణ మైనార్టీ మాజీ ఉపాధ్యక్షుడు అమేర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వ్యక్తిగత కారణాలతో ఈనెల 24న తాను బీఆర్‌ఎస్‌కు రాజీనామ చేసినట్లు ప్రకటించినట్లు తెలిపారు. కానీ ఇప్పటి వరకు ఏ పార్టీలో జాయిన్ కాలేదన్నారు. ప్రతిపక్షాల వైఖరి నచ్చక తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాలను కలుపుకుపోతూ అందరిని కంటికి రెప్పలా కాపాడుతూ వస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు డాక్టర్ సంజయ్ గెలుపు శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు.

## వైభవంగా ప్రారంభమైన శత చండీయాగం



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న పూజారులు

జగిత్యాల టౌన్, నవంబర్ 5: జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో శత చండీయాగం ప్రారంభమైంది. తిగుళ్ల విషు శర్మ ఆధ్వర్యంలో శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక పర్యవేక్షణలో వైభవోపేతంగా పూజలు చేశారు. మహిళలు హాజరయ్యారు.

## కొలువు సాధించిన యువకుడికి సన్మానం

జగిత్యాల రూరల్, నవంబర్ 5: బాలపల్లి గ్రామానికి చెందిన కమలాకర్ రావు ఇటీవల నిర్వహించిన పోలీస్ నియామక పరీక్షల్లో ఉద్యోగం సాధించారు. ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలవడంతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో జగిత్యాల వైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణ, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టీవీ సూర్యం పాల్గొన్నారు.

## సంజయ్ కుమార్ ఔదార్యం

- బహ్రెయిన్‌లో తుంగూర్ వాసి అనారోగ్యంతో మృతి
- మృతదేహం తీసుకువచ్చేందుకు వాహనం ఏర్పాటు
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం

సారంగాపూర్, నవంబర్ 5: బహ్రెయిన్‌లో ఉపాధి నిమిత్తం వెళ్లిన తుంగూర్ వాసి అనారోగ్యంతో మృతి చెందగా జగిత్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మృతదేహన్ని స్వగ్రామం తీసుకువచ్చేందుకు వాహనాన్ని ఏర్పాటు చేశారు. వివరాలిలా ఉన్నాయి. బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన కొల్లూరి రమేశ్ ఉపాధి కోసం బహ్రెయిన్‌కు వెళ్లాడు. రమేశ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయాన్ని నాయకులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి మృతదేహాన్ని స్వగ్రామం తీసుకువచ్చేందుకు ఉచితంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెగడపల్లి, నవంబర్ 5: మండల కేంద్రంలో స్థానిక సహకార సంఘానికి చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం అడాప్షన్ అధికారి అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం సీఈవో తడ్కమడ్ల గోపాల్‌రెడ్డి, విండో సిబ్బంది హైమద్, అనిల్, ఆంజనేయులు పాల్గొన్నారు.



కోరుట్ల : వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న సంజయ్ సతీమణి కల్వకుంట్ల దీప్తి



మల్లాపూర్: సంజయ్‌కు నామినేషన్ ఖర్చుల కోసం నగదును అందజేస్తున్న సిద్ధయ్య

# ఇంటింటా తిరిగి.. ఓటు అభ్యర్థించి

- కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లను గెలిపించాలని పలు చోట్ల ప్రచారం
- బీఆర్‌ఎస్‌తోనే కోరుట్ల అభివృద్ధి..



మెట్‌పల్లి : మ్యానిఫెస్టో పత్రాన్ని అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న కల్వకుంట్ల సరోజన

మెట్‌పల్లి, నవంబర్ 5: పట్టణంలోని 23వ వార్డులో బీఆర్‌ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల తల్లి సరోజన ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి తన బిడ్డ సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సేవా భావంతో రాజకీయాల్లోకి వచ్చిన సంజయ్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తారని, ప్రజలకు సేవ అందిస్తారన్నారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, కౌన్సిలర్లు ఒజ్జెల బుచ్చిరెడ్డి, చెర్లపల్లి లక్ష్మి, నాయకులు గాజె చిన్న రాజన్న, జరుపుల భారతి, ఒజ్జెల శ్రీనివాస్, గజం రవికాంత్, జరుపుల రాయల్ నాయక్, సారథిగౌడ్ పాల్గొన్నారు.

కోరుట్ల, నవంబర్ 5: పట్టణంలోని 15వ వార్డు భీముని దుబ్బలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సతీమణి కల్వకుంట్ల దీప్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ ఆడెపు కమల-మధుతో కలిసి ఇంటింటా తిరుగుతూ బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, కారు గుర్తుకు ఓటు వేయాలని మ్యానిఫెస్టో కరపత్రాన్ని అందజేశారు. ఇక్కడ వైస్ ఎంపీపీ చీటి స్వరూప, కో-ఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కల్యాణి, బీఆర్‌ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంటేడి నందిత, ఆడెపు శశికళ, భారతి, మాధవి, తదితరులున్నారు.



మెట్‌పల్లి రూరల్ : వెల్లుల్లలో వృద్ధురాలికి మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ సాయిరెడ్డి

### సంజయ్ నామినేషన్ ఖర్చులకు విరాళం

మల్లాపూర్, నవంబర్ 5: కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లపై అభిమానంతో రాఘవపేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సాధారణ కార్యకర్త బోయిని సిద్ధయ్య తన వంతుగా రూ. 10 వేల నగదును నామినేషన్ ఖర్చుల కోసం ఆదివారం అందజేశారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు దేవ మల్లయ్య, భైరి రవికుమార్, గణేశ్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 5: వెల్లుల్ల గ్రామంలో డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మారు సాయిరెడ్డి, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ వృద్ధులు, మహిళలకు పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, పదేళ్లలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతూనే, మరోవైపు ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రతినిధ్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తనయుడు, వైద్యుడు డాక్టర్ సంజయ్‌ను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు పాక నర్సయ్య, జుంగుల మారుతీగౌడ్, జోగ రాము, నల్ల భూమేశ్, మంతెన రాజు, బందెల రాజు, కొంతం శ్రీనివాస్, మ్యాత అరవింద్, ప్రవీణ్, పర్రె భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

- పని చేసే ప్రభుతానికి ప్రజలు మద్దతివ్వాలి
- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- బీఆర్‌ఎస్‌లో ముదిరాజు సంఘం సభ్యుల చేరిక



పార్టీలో చేరిన నాయకులు, మహిళలతో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి, నవంబర్ 5: ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని, పని చేసే ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మెట్‌పల్లి పట్టణానికి చెందిన ముదిరాజు సంఘం నాయకులు, సభ్యులు ఆదివారం పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, తొమ్మిదేండ్లలో ఊహించని సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిని చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని, సేవా భావంతో రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జక్కని బాబు, ముదిరాజు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ ఏం చేసినయ్..?

### జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

రాయికల్, నవంబర్ 5: 'ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని ఏండ్లకేండ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ఒరగబెట్టిందేమీ లేదు. నమ్మి ఓటేసిన ప్రజలను ముంచుడు తప్ప, చేసిన మేలు ఉన్నదా..? మోసం చేయడం.. గద్దెనెక్కడం వారి నైజం. 60 ఏండ్ల నుంచి అదే జరిగింది. కానీ ఎప్పుడైతే రాష్ట్రంలో బీఆర్‌ఎస్ సర్కారు వచ్చిందో అప్పటి నుంచి ప్రజలకు మంచిరోజులు వచ్చాయి. అభివృద్ధి, సంక్షేమం చేరువై ముఖాల్లో సంతోషం కనిపిస్తున్నది. ఆ పార్టీలను నమ్మితే మళ్లీ పాత కథే అవుతుంది. ఆగమైపోతామని' జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం రాయికల్ మండలం అయోధ్య, ఉప్పుమడుగు గ్రామాల్లో మాజీ మంత్రి రాజేశంగౌడ్‌తో కలిసి విస్తృత ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తనకు మద్దతు తెలిపి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. అనంతరం మాట్లాడారు. పదేండ్ల కాలంలో అయోధ్య గ్రామంలో రూ.25.2 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. గత పాలనలో ఈ ప్రాంతం ఎలా ఉందో.. బీఆర్‌ఎస్ పాలనలో ఎలా మార్పు చెందిందో చూసి ఓటేయాలని కోరారు. అనంతరం అయోధ్య, ఉప్పుమడుగు గ్రామాలకు చెందిన 100 బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే, మాజీ మంత్రిల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. ఇక్కడ సర్పంచులు ఎడమల జీవన్ రెడ్డి, కైరి ముత్తయ్య గౌడ్, ఎంపీపీ సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాణి, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, నాయకులు కొండల్ రెడ్డి, వినోద్ రావు, సురేశ్ గౌడ్, నర్సయ్య, వెంకటేశ్ గౌడ్ ఉన్నారు.